పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఈ నెల 11న నూజివీడుకు సీ.ఎం చంద్రబాబు పర్యటన

**నూజివీడు,ఏప్రిల్07 ప్రభాతవార్త :** నూజివీడు నియోజకవర్గంలో ఈనెల 11వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ కార్యక్రమాలలో పాల్గొనవచ్చునని, ఈ దృష్ట్యా వివిధ శాఖల అధికారులందరూ తమ శాఖలకు సంబందించి అన్ని వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈనెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలతో పాటు , పీ4 కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం, అనంతరం ప్రజావేదికలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందన్నారు. . గ్రామంలోని అత్యంత నిరుపేదల వివరాలు, వాటి సామజిక, ఆర్థిక పరిస్థితి, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలు, తదితర అంశాలపై నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను ముఖ్యమంత్రివర్యులు అడిగే అవకాశం ఉందని, కావున సంబంధిత శాఖల అధికారులందరూ తమతమ శాఖలకు సంబందించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బిసి లోన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు లబ్ధిదారులను, రుణాల మంజూరు చెక్కులను సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి విచ్చేసే గ్రామం, మండలంలకు సంబంధించి స్వర్ణాంధ్ర-2047 కార్యాచరణ ప్రణాళికలను, స్థానిక సమస్యల వివరాలు, ఆయా ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవాలని చర్యలు, తదితర వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో నిరుపేదలు, కులవృత్తుల వారి వివరాల సమాచారం సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో స్వర్ణాంధ్ర విజన్ -2047 కు సంబంధించి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. స్థానికంగా రైతులు, మామిడి , తదితర ఉద్యానవన పంటలకు సంబంధించి వివరాలు, వాటి సాగు అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, డిపిఓ కె. అనురాధ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆక్వా రైతుల ధర్నా

- క్రాప్ హాలిడే తప్పదని హెచ్చరిక
-రొయ్యకు గిట్టుబాటు ధరపై ఆందోళన
- రైతుల నిరసనతో దద్దరిల్లిన పూలపల్లి సెంటర్








**ప్రభాతవార్త పాలకొల్లు :** పాలకొల్లు మండలం పూలపల్లి సెంటర్లో ఆక్వా రైతుల కదం తొక్కరు. రైతుల ధర్నాతో దద్దరిల్లిపోయింది. గాంధీ భగవాన్ రాజు నాయకత్వంలో రైతులు తమ నిరసన వెలిబుచ్చారు. జూలై నుండి సెప్టెంబర్ వరకు మూడు నెలలపాటు క్రాప్ హాలిడే తప్పదని హెచ్చరించారు. ఇప్పటికీ ఆ క్వారైతులు కుదేలయ్యారని 100 కౌంట్ కనీసం 250కు కొనాలని డిమాండ్ చేశారు. ముడిసరుకు ధరలు తగ్గినందున మేత ధరలు తగ్గించాలని కోరారు. ఆచంట పాలకొల్లు నరసాపురం నియోజకవర్గం నుండి రైతులు భారీగా పాల్గొని సంఘీభావం తెలిపారు. పలువురు రైతు నాయకులు ఈ సభలో మాట్లాడారు. ఆక్వా రైతు సమస్యలను ప్రభుత్వం సీరియస్గా తీసుకోవాలని కోరారు.



# నూజివీడులో ఈదురు గాలులు, తుఫాను బీభత్సం

- మామిడి, మొక్కజొన్న, మిర్చి, పొగాకు కు అపార నష్టం
-ఆందోళనలో రైతాంగం



**నూజివీడు, ముసునూరు , ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** నూజివీడు లో సోమవారం ఈదురుగాలులు, తుఫాను బీభత్సం తో రైతులు భయాందోళన చెందుతున్నారు. నూజివీడు పరిసర మండలాల్లో ముసునూరు పరిసర గ్రామలలో పొగాకు, మిర్చి, మొక్కజొన్న, అరటి, మామిడి పంటలు అధిక విస్తీర్ణంలో రైతులు సాగుచేశారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ఈదురు గాలుల తో కూడిన అకాల వర్షం చుట్టుపక్కల గ్రామాలలో వర్షం పడటంతో పంటలు తడిసిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగాకు పంటను కోత కోసి పందిరిలపై ఎండబెడుతున్నారు. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు రావడంతో అద్దెకు పర్దాలు తీసుకొచ్చి వర్షానికి తడిసిపోకుండా పంటను కప్పుతున్నారు. కమర్షియల్ మొక్కజొన్న పంట కొంతమంది కల్లాలలో ఎండబెడుతుండగా, సీడు మొక్కజొన్న పంట మాత్రం అదే రోజు కండెలు కూలీలతో విరిపించి ట్రాక్టర్ల ద్వారా సంబంధిత సీడ్ కంపెనీల ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. అయితే అక్కడక్కడ వర్షం పడటం కారణంగా పంటపై వర్షం పడటంతో ఖండేలు తేమగా ఉన్నాయి. పొలంలో నేల కూడా తడిసిపోవడంతో కూలీలు పొలంలోనికి వెళ్లేందుకు వీలు పడటం లేదు. ఇప్పటికైనా వర్షం రాకుండా వాతావరణం అనుకూలిస్తే మొక్కజొన్న పంటను కూలీల ద్వారా సమకూర్చుకోవచ్చని రైతులు చెబుతున్నారు. పొగాకు పంట తడిసిపోతే పొగాకులో ఉండే నికోటిన్ అనే పదార్థం వర్షం నీటికి కారిపోతుంది. అప్పుడు పొగాకులో సారమంతా పోతుందని పంట ను వ్యాపారులు కొనుగోలు చేయరని , కొంతమంది కొనుగోలు చేసినప్పటికీ గిట్టుబాటు ధర రాదని పొగాకు రైతులు లబోదిబోమంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించి పంట చేతికి అందే దశకు వచ్చేనరికి ప్రతి సీజన్ లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. పెసర, మినుము, వేరుశనగ పంటలు కూడా అక్కడక్కడ సాగు చేశారని వారు పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. ఈదురు గాలులు రావడంతో అరటి, చెరుకు పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు. పొగాకు, చెరకు అరటిపంటలకు ఎకరానికి రూ. లక్షకు పైగా పెట్టుబడి ఖర్చుయిందని రైతులు పేర్కొన్నారు. మొక్కజొన్నకు 50 వేలు వరకు ఖర్చు అయిందని వర్షానికి దెబ్బతింటే తీవ్రంగా పంట నష్టం జరుగుతుందని వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముసునూరు మండలం చెక్కపల్లి, అక్కిరెడ్డిగూడెం,



గోగులంపాడు, పరిసర గ్రామాలలో చెరకు పంటను అత్యధికంగా సాగు చేస్తారు. వర్షం ఈదురు గాలులు వస్తే చెరుకు పంటకు నష్టం జరిగే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. నూజివీడు ,చాట్రాయి, ఆగిరిపల్లి మండలాలలో మామిడి తోటలు అత్యధిక విస్తీర్ణంలో ఉన్నాయి. ఈదురు గాలులు వర్షానికి మామిడికాయలు రాలిపోయి రైతులకు భారీగా నష్టం జరిగే అవకాశం ఉంది. అసలే ఈ ఏడాది మామిడి పండ్లు అంతంత మాత్రమే దిగుబడి ఉంది. ఉన్న కొంచెం దిగుబడి కూడా అకాల వర్షం కారణంగా మామిడి పంట నాణ్యత కూడా దెబ్బతింటుందని, వర్షానికి మామిడికాయ లోపల పురుగులు వచ్చే పరిస్థితి ఉందన్నారు. ఈ కారణంగా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత సీజన్లో వర్షం పడకుండా ఉంటేనే రైతులకి మేలు జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. పంటలను రక్షించుకునేందుకు రైతులకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా పంటలను కప్పుకునే పరదాలను అందజేయాలని రైతులు కోరుతున్నారు.

# రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం. - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే నాయకర్



**మొగల్తూరు ప్రభాతవార్త :** సాగు చేసే ప్రతీ రైతుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. సోమవారం సాయంత్రం మొగల్తూరు ఆదర్శనగర్ కాలనీలో రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంబించి మాట్లాడారు. దాళ్వా పంట చేతికి వచ్చిన ప్రతీ రైతు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. కామన్ రకం వరి క్వింటాళ్ళుకు రూ. 2,300లు, గ్రేడ్ వన్ రకానికి క్వింటాళ్ళుకు రూ. 2,320లు చప్పున 48 గంటల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. చేలల్లో అరుతడి పంటగా సాగు చేసుకునే రైతులకు సబ్సిడిపై మినుము, పెసలు సరఫరా చేస్తున్నామని సాగుకు అవసరమయ్యే క్రిసీ ట్రాక్టర్లు. బ్యాటరీ స్ప్రేయర్లు సబ్సిడిపై అందిస్తున్నట్లు ఆయన వివరించారు. సాగుకు అవసరమయ్యే యంత్ర సామాగ్రికి ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షుడు కొల్లాటి గోపికృష్ణ, నిప్పులేటి తారకరామారావు, ఇంజేటి దానం, లక్కు



బాబి, సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, ఉప సర్పం చ్ బోణం నర్సింహరావు, నీటి సంఘ ఉపాధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు, ముక్కుగిరి,వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఏడిఏ అనిల్ కుమారీ, తహసీల్దార్ రాజ్ కిషోర్, ఏవో అబ్దుల్ రహీమ్, రైతులు, ఆర్బికే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రమణీయంగాసీతారాముల కళ్యాణములు

**ఆగిరిపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణములుఅనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు . ఆదివారం ఆగిరిపల్లి గ్రామం లో శ్రీ శోభనాచల స్వామి రామచంద్రుల వారికి వేకువ జామునే పంచామృత స్నపన, అభిషేకము, అర్చన, ఆలయ అర్చకులచే మంత్రపుష్ప తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. అనంతరం శోభనాచలుని రాములవారు ని గ్రామోత్సవం నిర్వహించి పొగడ చెట్ల మండపం వద్ద ముదిరాజు సంఘం వారిచే కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. ఆగిరిపల్లి లోని కోదండ రామాలయంలో కల్యాణోత్సవం రమణీయంగా నిర్వహించారు . స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం సీతా రామ సమేతంగా మేళ తాళాలతో గ్రామోత్సవం వైభోగ నిర్వహించారు. భక్తులచే కల్యాణోత్సవం నిర్వహించి అనంతరం గ్రామస్తుల సహకారంతో సుమారు 4000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . స్థానిక విరూపా టౌన్షిప్ వన్, సాయి ధ్యాన మందిరంలో రాములోరి కళ్యాణం నిర్వహించి కళ్యాణం అనంతరం 500 మందికి అన్నప్రసాద వితరణ జరిగింది. మండలంలోని వడ్లమాను, వట్టిగుడిపాడు, కలటూరు, నరసింగపాలెం, చిన్న ఆగిరిపల్లి, సింగన్నగూడెం, తోటపల్లి, నెక్కలం గొల్లగూడెం, కనసానపల్లి, శోభనాపురం, చొప్పరి మెట్ల, గొల్లగూడెం మొదలు గ్రామాల్లో కళ్యాణ మహోత్సవములుఅన్న ప్రసాద వితరణ లు చేయటం



జరిగింది.

# నేడే మార్టేరు వెంకన్న బాబు తీర్థం

**పెనుమంట్ర, ఏప్రిల్-07, ప్రభాతవార్త :** మండలంలోని మార్టేరులో వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి తీర్థం నేడు అంగరంగ వైభవంగా సాగనుంది సోమవారం రాత్రి స్వామి వారి 67వ వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. దక్షణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన%వ% ఈ వెంకటేశ్వర స్వామి వారిని



భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకుంటారు. చెల్లించుకుంటారు.శ్రీ వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ ఈ ఆలయానికి ఎంతో విశిష్టత ఎవరి షాపుల్లో అడుగుపెడితే వారికి ధనం ఆంబోతు చనిపోవడం వల్ల ఇక్కడే పూడ్చారని అందుకే ఈ గుడిలో ప్రతి తీర్థానికి ఆంబోతుల మంగళవారం మధ్యాహ్నం నుండి స్వామివారి రథోత్సవం శ్రీధర్ స్వామీజీ ప్రారంభిస్తారని మంగళవారం తెల్లవారుజాము నుండి స్వామివారికి మొక్కుబళ్ళు కూడా దేవస్థానం చైర్మన్ వెలగల చిన్నబాబు ఉన్నదని గతంలో ఇక్కడ ఒక ఆంబోతు వచ్చేది అని అన్నారు. క్రమేపి ఆ ఆస్థానంలోని గుడి కట్టారు అని అన్నారు. ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. రథోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కమిటీ తెలిపింది. మధ్యాహ్నం నాలుగు గంటల నుండి హై స్కూల్ గ్రౌండ్ లో అన్న సమారాధన జరుగుతుంది. సాయంత్రం మార్టేరు సెంటర్లో అనాదిగా వస్తున్న భారీ బాణసంచా కాల్చబడును. ఇప్పటికే హై స్కూల్ గ్రౌండ్ లో పెద్ద ఎత్తున దుకాణాలు, జెయింట్ వీల్స్, రంగులరాట్నం అలరిస్తున్నాయి. ఎంతో విశిష్టత కలిగిన ఈ స్వామి వారిని దర్శించుకోవాలని కమిటీ కోరింది.

# ఆసుపత్రుల లో డిజిటల్ పేమెంట్ విధానం అమలు చేయాలి.

**భీమవరం ఏప్రిల్ 7 ప్రభాతావార్త :** అన్ని ఆసుప్రతుల లోను డిజిటల్ మనీ చెల్లింపులు విధానం అమలు చేయాలని నరసాపురం జనసేన ఉపాధ్యక్షుడు పోలిశెట్టి సాంబ సోమవారం ప్రజా ఫిర్యాదులకార్యక్రమం లో కలెక్టర్ చదలవాడ నాగరాణికి వినతి నిచ్చారు. కార్పొరేట్ వ్యవస్థకి చెందినకొన్ని హాస్పిటల్స్ లో ఎక్కడ డిజిటల్ మనీ వ్యవస్థ కొనసాగట లేదు. ప్రాణాలు గుప్పట్లో పెట్టుకుని హాస్పిటల్ కి వస్తుంటే క్యాష్ రూపంగా ఇస్తేనే వైద్యం, ఆన్లైన్ చలామణి లేదు అంటుంటే పేషెంట్ పరిస్థితి ఎలా ఉన్నా పేషెంట్ ని తీసుకొచ్చే వాళ్ళు పరిస్థితి అయోమయం అయిపోతుంది. దయచేసి ఈ వ్యవస్థ గాడిన పడేలా తగున చర్యలు తీసుకోవాలి. ఎమర్జెన్సీగా హాస్పటల్ కి వచ్చే వారికి ఎంతో మేలు చేకూర్చేపద్ధతి అమలు చేయాలి. హాస్పటల్ వద్ద క్యాష్ వద్దు డిజిటల్ పేమెంట్ ముద్దు అనే బోర్డ్స్ పెట్టగలిగితే అటు పేషెంట్స్ పేషెంట్స్, కూడా వచ్చేవారు



చాలా ఆనంద పడతారు ఎమర్జెన్సీగా హాస్పిటల్ కి వస్తుంటే ఇక్కడ ఈ నిబంధనలు కనపడిసరికి పేషెంట్ తాలూకా వారి లబోదిబో అనే పరిస్థితి లేకుండా చూడాలి. క్యాష్ రుపంగా ఇవ్వాలంటే ఇంత పర్సంటేజ్ ఇచ్చి క్యాష్ రూపంగా మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. దయచేసి ప్రతి కార్పొరేటర్ హాస్పిటల్ లో పరిస్థితులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని నరసాపురం జనసేన పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి సాంబ కలెక్టర్ ను కోరారు.

# నాటు సారాయి స్థాపరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి

**చింతలపూడి..ప్రభాత వార్త :** చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నామవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా భూక్యా నాగరాజు, అను వ్యక్తి కి సంబంధించిన ఒక ప్లాస్టిక్ డ్రమ్ము లలో ఉన్న (100) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి,అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది! అలాగే టి.నర్సాపురం మండలం , కొత్తగూడెం గ్రామం లో పాత నాటు సారాయి కేసులలో నిందితులుగా ఉన్న బి.దుర్గా రావు బంధాల మరియా దాసు లను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ టి.నర్సాపురం మరియు కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామము కు చెందిన లిమిడతా నాగ దుర్గా ప్రసాద్ను కామవరపుకోట తహసిల్దార్ వారి ఎదుట 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారము హాజరు పరచి బైండ్ ఓవర్ చేయడమైనది ఈ దాడులలో స్థానిక



చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు

# కామవరపుకోట లో విజులెన్స్, రెవిన్యూ అధికారులు దాడి

**చింతలపూడి.. ప్రభాత వార్త :** కామవరపుకోట మండలం శ్రీ వి శ్రీరాం బాబు, రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు వారి ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా, కామవరపుకోట గ్రామంలో విజిలెన్సు, రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఎరువులు మరియు పురుగు మందులు షాపు అయిన మేస్సేర్స్ శ్రీ సూర్య ఆగ్రో ఎంటర్ ప్రైజెస్ తనికీ చేయగా '%ఎా%' ఫారం లేనటువంటి రు.1,51,250/-లు విలువ కలిగిన 6.550 మెట్రిక్ టన్నుల ఎరువులు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికేట్ లేనటువంటి రు.91,880/-లు విలువ కలిగిన 24 లీటర్ల పురుగు మందులు గుర్తించి అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగినది. ఈ తనికీ విజిలెన్సు ఏవో శ్రీ . మీరయ్య,



విజిలెన్సు ఎస్సై శ్రీ సి హెచ్ . రంజిత్ కుమార్ మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీ . పవన్ కుమార్ మరియు రెవిన్యూ అధికారులు పాల్గొనడం జరిగినది .

# వరకట్నం వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య.

**ముదినేపల్లి. ఏప్రిల్ 7( ప్రభాతవార్త):**



వరకట్నం వేధింపులు తాగలేక సోమవారం వివాహిత ఆత్మహత్య చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన గుండా బత్తిన తిరుపతియ కుమార్తె తనుశ్రీ(19)సుమారు రెండు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన బెజవాడ అనిల్ ప్రేమిస్తున్నానని బలవంతంగా తీసుకువెళ్లి పెళ్లి చేసుకున్న విషయం మీద గతంలో కేసు నమోదు చేసినారు తరువాత అతను రిమాండ్ కి వెళ్లి వచ్చి ఆమె మైనార్టీ తీరిన తర్వాత ఇద్దరు 2024 అక్టోబర్ 21న ప్రేమ వివాహం చేసుకొని అదే గ్రామంలో అద్దె ఇంటిలో ఉంటూ కాపురం చేసుకుంటున్నారు ఈ మధ్యకాలంలో బెజవాడ అనిల్ కుమార్ తనకు 20 వేల రూపాయలు అవసరమని తన భార్యను పుట్టింటికి వెళ్లి 20 వేల రూపాయలు అడిగి తీసుకురమ్మని అంతేకాక గతంలో తన మీద పెట్టిన కేసు రాజీ పడమని వేధిస్తూ కొట్టగా అంతట ఆమె తన బాధ పుట్టింటి వారికి చెప్పుకొని భర్త వేధింపులు తట్టుకోలేక సోమవారం ఉదయం తన అద్దె ఇంట్లో గదిలో ఉరివేసుకుని చనిపోయి నట్లు ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏలూరు డిఎస్పి డి. శ్రావణ కుమార్ దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్సై పోలీసులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ

**పోడూరు, ఏప్రిల్-07, ప్రభాతవార్త:** మండల కేంద్రం పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గ్రామంలో సోమవారం ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారి డా. డి. సుప్రజ మాట్లాడుతూ "ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు" అనే అంశం పై మాట్లాడారు. ఈ అంశం పై మాట్లాడుతూ గర్భాధారణ సమయం లో అధిక నాణ్యత కలిగిన సంరక్షణ, తల్లి మరియు శిశువులకు ప్రసవానంతర సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తద్వారా తల్లి బిడ్డ మరణాలను లేకుండా చేయవచ్చని, దానికి అనుగుణంగా అందరూ పని చేయాలని తెలిపారు.



# రైతులను, వ్యవసాయాన్ని గాలికి వదిలేసిన జగన్,

## మంత్రి డా. నిమ్మల



పోడూరు, ఏప్రిల్–07, ప్రభాతవార్త: రైతులను వ్యవసాయాన్ని పూర్తిగా గాలికి వదిలేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలో శనివారం ఒకే రోజున రూ 1.26 కోట్లతో పంట కాలవలు, డ్రైన్ల వెంబడి నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాలువల వెంబడి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ రైతులు, కూటమి నాయకులతో కలిసి వెళ్లారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు. మంత్రి రామానాయుడు భూమి పూజ జరిపి శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను, రైతులను గాలికి వదిలేసాడు అన్నారు. పంట కాలువలు, మురుగు కాలువలలో ఒక తట్ట మట్టి పూడిక తీత పనులు నోచుకోలేదన్నారు. లాకులు, షట్టర్స్, డోర్స్, రోప్స్ వంటి వాటికి మరమ్మత్తులు మాట అటుంచి కనీసం గ్రీజు వంటి మెయింటినెన్స్ కూడా చేయలేకపోయారని విమర్శించారు. చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడుతున్నారనీ మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకున్నారన్నారని అన్నారు. జగన్ రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడు చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద 20 వేలు కూటమీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పెనుమదం సర్పంచి తానేటి బాబురావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, కన్వీనర్లు నూటికుర్తి శ్యాంబాబు, బోసుపాముల నాగరాజు, నీటి సంఘం అధ్యక్షుడు దేవరపు దొరబాబు, ఎంపీపీ సుమంగళి, ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, టిడిపి వ్యవసాయ కమిటీ జిల్లా కార్యదర్శి రాచకొండ విశ్వనాథం (పెదబాబు), డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ దేవల్ల రామకోటి మోహన్, సిహెచ్ వెంకట నరసింహారావు, మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు, వద్దిపర్రు సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్, వద్దిపర్రు మాజీ ఎంపీటీసీ సభ్యుడు శీలం శ్రీనివాస్, టిడిపి కన్వీనర్లు బోసు పాముల నాగరాజు, తంగేళ్ల సత్యనారాయణ, గెద్దాడ రాంబాబు, జక్కం శెట్టి నాగరాజు, పాల నాగలక్ష్మి, దేవరపు పద్మ, బాల వరలక్ష్మి, బిజెపి నాయకులు కుసుమే ఆడమ్స్, నీటి సంఘం డైరెక్టర్ బొక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారిజత గిరి భద్రాచలం టూరిస్ట్ యాత్రల

## తాకిడి శ్రీరామనవమి వేడుకలు

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో ఉదయం శ్రీ స్వామివారి ఆరాధన తోమాల సేవ తీర్థప్రసాద్ గోష్టి అనంతరం భక్తులకి దర్శనం ఇచ్చారు. జిల్లా నలుమూల నుండి శ్రీకాకుళం విజయనగరం తూర్పుగోదావరి కృష్ణాజిల్లా పశ్చిమగోదావరి టూరిస్ట్ యాత్ర బస్సులు భక్తులకి ఆలయాలు ద్వారకాతిరుమల,మద్ది ఆంజనేయ స్వామి పారిజాతగిరి మీదుగా శ్రీ స్వామివారిని దర్శనం కల్పించినా టూరిస్ట్ యాత్ర బస్సులు,తిరుగు ప్రయాణంలో కూడా ఆలయం వద్దకి స్వామివారి భక్తులు దర్శనం కల్పించారు. వందలాదిగా వచ్చిన భక్తులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికిల రాంబాబు ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు.

## అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రాం విగ్రహాలను పునఃనిర్మాణం చేయాలి

**ప్రభాతవార్త నరసాపురం :**

నరసాపురం పట్టణం అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రాం గార్ల విగ్రహాలను పునః నిర్మాణం చేయాలని మాదిగ సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ (ఎమ్.ఎస్.పి) వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ సోమవారం నరసాపురం సబ్ కలెక్టర్ దాసి రాజును మర్యాదపూర్వం కలిసి వినతి పత్రం అందించి మాట్లాడారు. ఇటీవల రహదారుల విస్తరణలో భాగంగా డా" బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం పల్లం అవడం వలన ఎత్తు పెంచవలసిన అవసరం ఉందని అంతేకాకుండా పక్కనే అసంపూర్తిగా నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డా" బాబు జగజ్జీవన్ రాం గారి విగ్రహమును, ఇద్దరూ దేశానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి రెండు విగ్రహములను ఒకే చోట పక్కపక్కనే పునఃనిర్మానం చేయాలని సబ్ కలెక్టర్ తో చర్చించారు. సబ్ కలెక్టర్ స్పందించి ఈ వినతిని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ కు పంపుతున్నట్టుగా చెప్పారు. ఈ వినతి పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖకు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రికి, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్కు, నరసాపురం పార్లమెంటు సభ్యుడికి పంపనున్నట్టు, త్వరలో స్థానిక శాసనసభ్యులను, కాపు కార్పొరేషన్ చైర్మన్ ను కలవనున్నట్లు మీడియాకు సురేష్ మాదిగ తెలిపారు.



# జంగారెడ్డిగూడెంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ అధ్యక్షుడు తాటికొండ సుధాకర్ ఆధ్వర్యంలో 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు స్థానిక ఉప్పల మెట్టలో ఘంట అనురాధ ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణ అధ్యక్షులు సుధాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు సిద్ధాంత కర్తలైన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దిన దయాల్ ఉపాధ్యాయి, అటల్ బీహార్ వాజ్ పేయి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభలో పట్టణ అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అర్జుల మురళి, మల్లాది సీతారామారావు (ఎమ్మెస్సార్), కొప్పాక శ్రీనివాసరావు, వేమూరి శ్రీనివాస్,సునీల్ దత్త స్వామి, సొలస రవి, మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం మంత్రి నాదెండ్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలరాజు

జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణం ఉత్సవం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెంలోని రాజుల కాలనీలో శ్రీ గొలగమూడి వెంకయ్య స్వామి సేవా కేంద్రం నందు శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించారు. చామీకర ఫోటో స్టూడియో అండ్ ఈవెంట్స్ అధినేత నాగసూరి బాలసుబ్రమణ్యం, మాధురి దంపతులు, కామవరపుకోట ఏపీఎం కే ఎన్ సుబ్రహ్మణ్యం, నాగ అన్నపూర్ణ దంపతులు చేతుల మీదుగా కళ్యాణ నిర్వహించారు. భారీ స్థాయిలో భక్తులు పాల్గొన్నారు. తలుత వెంకయ్య స్వామి వారికి అభిషేకం, అర్చన , అష్టోత్రం చేశారు. కళ్యాణం అనంతరం ఏపీ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఉప్పులమెట్ట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పానకాలు ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ టి కేశవరావు, అన్నదాన నిర్వాహకురాలు చిన్ని రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ బిల్లు 2025 రద్దు చెయ్యాలి

కైకలూరు ఏప్రిల్ 7 (ప్రభాతవార్త): ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ మరియు రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లును అమోదించిన నేపథ్యంలో దేశంలో ఉన్న ముస్లీం మైనార్టీస్ అందరు అభద్రతాభావానికి లోనై తీవ్ర ధిగ్భ్రాంతీతో అవేదన చెందుతున్నారని, కావున తక్షణమే వక్ఫ్ సవరణ బిల్లు 2025 ను రద్దు చెయ్యాలని కైకలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జానీ తెలిపారు. సోమవారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు కైకలూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ముస్లిం మైనార్టీస్ ఆధ్వర్యంలో మిడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వక్ఫ్ బిల్లు కు మద్దతు తెలపటం పట్ల తెలుగు దేశం పార్టీలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులు తీవ్రమైన అందళన చెందినట్లు పేర్కొన్నారు. ముస్లిం సంఘాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకొన్న దానికి కట్టుబడి ఉంటామని, అవసరమైతే పార్టీ పదవులకు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చెయ్యడానికైన సిద్ధమేనని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ ఏర్పరిచి ముస్లింలకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో రఫీబా,రఫీ బాషా,భాషీద్ గఫూరా?న్, అస్లాం,బషారు షాబుద్దీన్,బాబు. సుబానీ,తదితరులు పాల్గొన్నారు



## వాహనం ఢీకొని వ్యక్తి మృతి



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం – అశ్వరావు పేట రోడ్డులో సబ్ స్టేషన్ మెట్ట డౌన్ లో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి. తిరుమల దేవి పెటకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం.



అత్తిలి – ఏప్రిల్ 7 ( ప్రభాత వార్త ): ప్రతి వ్యక్తి ఆరోగ్యం గా ఉంటె భవిష్యత్తి ఆశాజనకంగా ఉంటుందని అత్తిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్ . సురేఖ అన్నారు. అత్తిలి ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. గర్భధారణ సమయంలో భాధ్యత , సంరక్షణ, శిశు రక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. మాతా శిశుమరణాలు తగ్గించటానికి అందరు కృషిచేయాలని కోరారు. సిహెచ్ ఓ పి మురళి , హెచ్ ఈ జి. ప్రమీలారాణి , జిఎస్ గనిరాజు తదితరులు పాల్గొన్నారు .

## ఉపాధిపథకం అప్పులకోసం ఇంటర్వ్యూలు.

అత్తిలి – ఏప్రిల్ 7 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల పరిషత్ కార్యాలయం వద్ద చంద్రన్న స్వయం ఉపాధి సోపానం నిమిత్తం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వులు కార్యక్రమమునకు ఎంపీడీఓ పి శామ్యూల్, 6 బ్యాంక్ ల బ్యాంకు మేనేజర్ లు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 11 గ్రామాలకు చెందిన 383 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 176 మంది బిసి కార్పొరేషన్ అప్పులకోసం ,199 మంది ఓసి కార్పొరేషన్ అప్పులకోసం, 8 మంది ఈబీసీ కార్పొరేషన్ అప్పులకోసం దరఖాస్తు చేసుకున్నారు.

## ఆలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన



అత్తిలి – ఏప్రిల్ 7 ( ప్రభాత వార్త ): పెంటపాడు మండలం రావిపాడు గ్రామంలో గల చిన రామాలయం వద్ద శ్రీ రామ నవమి వేడుకలు సందర్భంగా బల్లిపాడు మదన గోపాల్ మోడల్ స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకుల ను ఆకట్టుకున్నాయి.విద్యార్థులు ప్రదర్శించిన జానపద, వెస్టన్, పోక్, కూచిపూడి నృత్యాలతో పాటు కర్రసాము, కరాటే విన్యాసాలు ప్రేక్షకుల ను అలరించాయి. కార్యక్రమం లో గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ చైర్మన్ పసుపులేటి తాతాజీ, కమిటీ సభ్యులు, చిట్నీడి రమేష్, పాఠశాల డైరెక్టర్ తిరుపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా పలు దేవాలయాలు సందర్శించిన

## చైర్ పర్సన్ బత్తిన లక్ష్మీ

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త:శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పలు దేవాలయాలు చైర్ పర్సన్ బత్తిన లక్ష్మీ సందర్శించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం బత్తిన లక్ష్మీ మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహం ప్రతి కుటుంబం పై ఉండాలని ప్రతి ఒక్కరిని ఆయురారోగ్యాలతో కాపాడాలని ఆ భగవంతుని ప్రార్థించినట్టు ఆమె అన్నారు. చైర్ పర్సన్ బత్తిన లక్ష్మీ చిన్న దంపతులు పాల్గొన్నారు.

## సీత రామస్వామి వారి ఆలయాలకు నూతన వస్త్రాలు బహుకరణ



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెం లోని శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ రామనవమి సందర్భంగా ఆదివారం స్వామి వారికి కళ్యాణ క్రతువు నిర్వహించారు. శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా గుర్వాయిగూడెం, గంగారెడ్డిగూడెం లోని సీతారామ స్వామి వారి ఆలయాలకు దేవాలయాలకు, దత్తత దేవాలయాలైన మైసన్న గూడెం రామలయంకు, అనుసంధ దేవాలయమైన చల్లవారిగూడెంలో శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంకు నూతన వస్త్రాలు, తలంబ్రాలు, ముత్యాలు, ప్రసాదాలు స్వయంగా ఆయా దేవాలయాలకు అందచేశామని కార్య నిర్వాహన అధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

## మానికల రాంబాబు ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

జంగారెడ్డి గూడెం, ప్రభాతవార్త: జంగారెడ్డి గూడెం బుట్టాయగూడెం రోడ్ లో వేంచేసివున్న శ్రీ సీతా రామ స్వామి వారి దేవస్థానం నందు నవమి సందర్భంగా వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. నాయకులు పెనుమర్తి రామకుమారు,రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు, కొండ్రెడ్డి కిషోర్, గుమ్మడి ప్రసాద్, చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కళ్యాణం మహోత్సవంలో పీట్ల మీద కూర్చున్న దంపతులు దారా చక్రి, వందనపు రామకృష్ణ, సోనీ మెడికల్స్ నాగేశ్వరావు, పగలపాటి గంగాధర దంపతులు పాల్గొన్నారు. శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, గోకుల తిరుమల పాజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి స్వామి వారికి పట్టు వస్త్రములు,ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి అందజేయడం జరిగింది. ప్రసాద్ కంప్యూటర్స్ జంగారెడ్డిగూడెం , మమత హాస్పిటల్ జంగారెడ్డిగూడెం వారు భక్తులకు ప్రసాద విస్తరణ చేశారు. శ్రీ స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి



నూజివీడు,**ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలు రీఓపెన్ కాకుండా వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు ఎస్పి .కె .ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, కలిసి కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి అర్హులైన వారి అర్జీలను నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలన్నారు. . పరిష్కారానికి వీలుగాని అర్జీలను అందుకు గల కారణాలను స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు అందిన అర్జీలలో కొన్ని నూజివీడు మండలం హనుమంతనిగూడెం గ్రామానికి చెందిన మంతెన వీరాస్వామి తనకు రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరగా, దరఖాస్తు పరిశీలించి పరిష్కరించాలని వ్యవసాయశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

## అర్జీదారుల సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపాలి:కలెక్టర్ చదలవాడా నాగరాణి

భీమవరం ఏప్రిల్ 7 ప్రభాతవార్త : పిజిఆర్ఎస్ అర్జీలకు నిర్ణీత గడువులోపుగా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరము నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని అర్జీదార్లవద్ద నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులు స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో సమావేశమై మాట్లాడుతూ నిర్ణీత గడవులోపుగా ఫిర్యాదులను పరిష్కరించని అధికారులపై చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, అధికారులు అంతకన్నా ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాల్సిందేనని గట్టిగా చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో కొందరు అధికారులు నిర్లిప్తంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సమస్యను పరిష్కరించడం అంటే మీ పైన కూడా పని భారాన్ని తగ్గించుకున్నట్లేనని, సరైన పరిష్కారం చూపకపోతే రెట్టింపు పని భారం పెరుగుతుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అవసరమైతే అధికారులే స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవాలను బేరీజు వేసుకుని చక్కని పరిష్కారాన్ని చూపించాలని, పరిష్కారం కానీ సమస్యలు ఉంటే అర్జీదారానికి ఏ కారణం చేత సమస్యను పరిష్కారం చేయలేకపోతున్నామో అర్థమయ్యేలా వివరించి సమాధానపరచాలన్నారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా 279 అర్జీలను స్వీకరించడం జరిగినది. కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పి.డి డా.కె.సి.హెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితర్లు పాల్గొన్నారు.



## మాచవరం మేజర్ కు 300 క్యూసెక్కుల నీటిని నిరాటంకంగా సరఫరా చేయాలి

## ఆళ్ళ వెంకట గోపాలకృష్ణా రావు

ఆగిరిపల్లి ఏప్రిల్ 7 ప్రభా త వార్త :నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3 వ జోన్ లోని నూజివీడు బ్రాంచ్ కాలువ కు వారం రోజుల క్రితం నీటి విడుదల చేసిన అనంతరం ఈదర దగ్గర మాచవరం మేజర్ రెగ్యులేటర్ నుండి దిగువ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసిన నేపథ్యంలో అవి సోమవారం మధ్యాహ్నం మాచవరం మేజర్ 6.00 కి.మీ. ఆగిరిపల్లి మండలం శోభనాపురం చేరుకోగా 6.00 కి.మీ.వంతెన దగ్గర నుండి దిగువకు విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు స్థానిక డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పామర్తి శ్రీనివాసరావు (నున్న), వైస్ చైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు (బొద్దనపల్లి) స్థానిక ఎన్.ఎస్.పి. అధికారులతో కలిసి పరిశీలించారు ఆ సమయంలో 90 క్యూసెక్కులు దిగువకు విడుదల అవటాన్ని గమనించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ పైన నూజివీడు బ్రాంచ్ కాలువ నుంచి తీవ్ర నీటి ఎద్దడి ఉన్న దృష్ట్యా మాచవరం మేజర్ కు కేవలం 90 క్యూసెక్కు లు మాత్రమే వస్తున్నాయని ఈ నీటి పరిమాణాన్ని 300 క్యూసెక్కులకు పెంచి ఏప్రిల్ 20 వరకు సాగునీటిని విడుదల చేయాలని ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. మాచవరం మేజర్ గుండా సాగర్ జలాలు ప్రస్తుతం నూజివీడు నియోజకవర్గం శోభనాపురం వరకే వచ్చాయని ఇంకా దిగువ ప్రాంతంలోని గన్నవరం నియోజకవర్గంలోని గొల్లనపల్లి, కొండపావులూరు, సూరంపల్లి, నున్న నీటి సంఘాల పరిధిలో ఆరుతడి పంటలకు, త్రాగునీటి చెరువులకు ఇవ్వవలసి ఉందని అట్లాగే జక్కంపూడి మేజర్ ద్వారా దిగువ ప్రాంతానికి సాగునీరు ఇవ్వవలసి ఉన్న దృష్ట్యా మాచవరం మేజర్ కు డిశ్చార్జి ని 300 క్యూసెక్కులు పెంచాలని ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ యర్రా వెంకట శ్రీనివాసరావు ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు వై.నవీన్ బాబు, కే.ప్రసన్నకుమార్ ఆయకట్టు ప్రముఖులు నల్లజాల హరిబాబు, నక్కబోయిన బాబురావు, వేటూరి నాగమల్లేశ్వరరావు, నిమ్మగడ్డ శ్రీనివాసరావు, నల్లజాల రాజారావు, నక్కబోయిన రత్నారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆగర్తిపాలెం లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్చికి

## 70 సిమెంట్ బస్తాలు అందజేత......

పాలకొల్లు ఏప్రిల్ 7 ప్రభా త వార్త : పాలకొల్లు మండలం అగర్తిపాలెం గ్రామంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్చి నిర్మాణానికి 70 సిమెంట్ బస్తాలను అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామానాయుడు ను చర్చి నిర్వాహకులు కలిసి సిమెంట్ బస్తాలను కోరగా ధర్మారావు ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేశారు. వీటిని ఫౌండేషన్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడుకు చర్చి నిర్వహకులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్ రాజు, పాలపర్తి డేవిడ్ రాజు విప్పర్తి చిరంజీవరావు, నున్నబో యిన సత్యనారాయణ, రాయి ప్రసాద్ మండేల త్రిమూర్తులు, మేడిశెట్టి కేశవరావు పీతల శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు



# సగం చెరువులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు మండలం సగం చెరువు గ్రామంలో 60 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు ప్రారంభించారు. గ్రామంలో విద్యుత్తు లో వోల్టేజీ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు అనుభవిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదు. దీంతో ఎన్నికలకు ముందు మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లగా రాబోయేదికూటమి ప్రభుత్వమేనని, సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే సమస్య పరిష్కారం జరిగేలా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. దీంతో కొత్తగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈ రామకృష్ణ, AE శ్రీనివాస్, ఎంపీటీసీ మామిడి శెట్టి లలిత కుమారి , మండల టిడిపి అధ్యక్షులు కోడి విజయభాస్కర్, చల్లబోయిన సహదేవుడు, శీలం అశోక్, గూడాల లలిత రాజు, కళ్యాణం శ్రీనివాస్ శీలం వరప్రసాద్ కడలి నాగమణి, ఇంటి శ్రీరాముడు, రాయి ప్రసాద్ అందే కోటి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు



# 10న కేన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: ఆత్మ బంధువులం సేవ సంఘం ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఈ నెల 10న కేన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం ఉచితంగా నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధి సీనియర్ ఉర్దకం ఏసు బాబు తెలిపారు. స్వర్గీయ వెజ్జు వెంకటేశ్వర రావు నాయుడు రెండవ వర్ధంతి సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.

## ఘనంగా యం.యల్.ఎ, పి.యస్ సత్యనారాయణ జన్మదిన వేడుకలు



భీమవరం ఏప్రిల్ 7 ప్రభాతవార్త : శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు వ్యక్తిగత కార్యదర్శి ,గత కాలపు ఎడిఎ, ఎల్.బి.వి సత్యనారాయణ జన్మదిన వేడుకలు శాసనసభ్యుని కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.. శాసనసభ్యులు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సత్యనారాయణకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి నాయకులు ,కార్యకర్తలు సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

